@netifocusnews @focustv www.netifocusnews.com

TS-18-0006625

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | మంగళవారం 07, మే 2024 | పేజీలు: 04



## కడియం కావ్య గెలుపునకు ముస్లింల మద్దతు కోరిన ఝాన్సీరెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 06:

రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని పాలకుర్తి నియోజక వర్గం ఇంచార్జ్ హనుమాండ్ల రాజేందర్ రెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ముస్లింలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశానికి హాజరైన ముస్లిం పెద్దలను ఉద్దేశించి మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తి మద్దతు ఇచ్చి గెలిపించాలని మీ ఆదరణను ఎప్పటికీ మరువలేనని మీకే అవసరం వచ్చిన ఎల్లవేళలా అండగా మిగతా 2లో..









## ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అమ్ముతున్నాడు

### స్వేచ్ఛ, రిజర్వేషన్లు ఉండాలంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి..

- దళితులు, క్రిస్టియన్లు, ముస్లింలు, మహిళలంటే గిట్టదు
- ఈ ఎన్నికలలో బీజేపీకి బుద్ధి చెప్పి రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలి..
- రాహుల్ గాంధీ భారతదేశాన్ని ప్రగతి బాటలో ముందుకు నడుపుతారు
- మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించి నన్ను గెలిపించండి: కడియం కావ్య

హనుమకొండ (నేటి ఫోకస్ న్యూస్)మే 06:

నరేంద్ర మోడీ దేశాన్ని అమ్మకానికి పెడుతున్నాడు అని, దళితులు, పేదలు, క్రిస్టియన్లు, ముస్లింలు, మహిళలు అంటే గిట్టదు అని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అన్నారు. సోమవారం హనుమకొండ అసుంత భవన్‌లో ఏర్పాటు చేసిన మాలల ఆత్మీయ సమ్మేళనంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దాల్వీ, స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి , వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజుతో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. ఇన్నాళ్లు మన అందరిని అంబేద్కర్ కాపాదారు. మిగతా 2లో..

## రేవంత్ రెడ్డిలా అబద్ధాలు చెప్పి ఓట్లు అడగను

- గురుకులాల కార్యదర్శిగా ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాను
- ఎంపీగా గెలిపిస్తే నాగర్ కర్నూల్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..
- బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

అధికారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాగా అబద్ధాలు, మోసపూరిత హామీలు ఇచ్చి ఓట్లు అడగనని,నిజాలు మాత్రమే ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతానని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ భారాస అభ్యర్థి డా.ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. సోమవారం వనపర్తి లోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో మాదిగల రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదిగల ఆత్మగౌరవ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గురుకులాల కార్యదర్శిగా కేసీఆర్ ప్రోత్సాహంతో ఎంతోమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగేలా తీర్చిదిద్దానని తెలిపారు.గురుకులాల్లో చదివిన విద్యార్థులు పైలట్లుగా, ఇంజనీర్లుగా, నౌకలు నడిపే కెప్టెన్లుగా తయారు చేశానని తెలిపారు.డా.బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కు అనే వజ్రాయుధంతో పేదల బతుకులు మార్చాలనే దృఢ సంకల్పంతోనేరాజకీయాల్లోకి ప్రవేశించానన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి ధ్యేయంగా నిస్వార్థంగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు.

బిజెపి కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తే, రాజ్యాంగం రద్దవుతుందని అన్నారు. రాజ్యాంగం పేదల బతుకులు చీకటి యుగంలోకి వెళ్తాయన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలపై అత్యాచారాలు, దాడులు, హత్యలు అధికమయ్యాయని అన్నారు.ఎస్సీ వర్గీకరణ చేస్తానని బిజెపి హామీ ఇస్తేఎమ్మార్పీఎస్ నాయకులు బిజెపికి మద్దతిస్తున్నారు.కానీ దళితులపై వివక్ష చూపుతున్న పార్టీ బిజెపినేనని అన్నారు. మణిపూర్ లో మహిళలపై దాడి చేసి నగ్నంగా ఊరేగించిన మిగతా 2లో..








## మీ ఆదరణ చూస్తుంటే.. కావ్య గెలుపు ఖాయమైనట్టే!

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్)-06:

రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపును కోరుతూ మండల పరిధిలోని చిన్న వంగరలో ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి ఓటు అభ్యర్థించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గడ్డపార పట్టి ఉపాధి హామీ కూలీలతో కలిసి కొద్దిసేపు పనులు చేసి వారితో ముచ్చటించారు. ఎల్బీ తండా, ఆర్సి తండా గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి సోమవారం పార్టీ ప్రచార రథంపై ఊరు రా కలియ తిరుగుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు జన సందోహంగా వచ్చి స్వాగతం పలకడంతో పండుగ వాతావరణం లా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. మీ ఆదరాభిమానాలు చూస్తుంటే కడియం కావ్య గెలుపు ఎప్పుడో ఖాయం మిగతా 2లో..



# రేవంత్‌లా అబద్ధాలు చెప్పి ఓట్లు అడగను

(మొదటి పేజీ తరువాయి..)

చరిత్ర బీజేపిదని విమర్శించారు. మాదిగల ఆత్మీయ సభ ఏ కులానికి కూడా వ్యతిరేకం కాదన్న ఆయన మాదిగలంతా రాజకీయంగా ఏకమై రాజ్యా ధికారం సాధించే దిశగా అడుగులు వేసి, చట్టసభల్లోకి అడిగిడాలని కోరారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యలపై పార్లమెంటులో గలం విప్పి, దశాబ్దాలుగా నెలకొన్న అన్ని సమస్యలు పరిష్కరిస్తానన్నారు.

**స్థానికేతరుడు మల్లు రవిని ఓడించాలి: నిరంజన్ రెడ్డి**

నాగర్ కర్నూల్ ప్రాంతంలో స్థానికేతరులు ఎంపీగా పోటీ చేస్తే ప్రజలు గెలిపించారని అన్నారు. ఖమ్మంకు చెందిన మల్లు అనంత రాములు, మల్లు రవిని రెండు సార్లు ఎంపీగా,నంది ఎల్లయ్యను ప్రజలు గెలిపించారనిహాగుర్తు చేశారు. స్థానికుడు తుంగభద్ర, కృష్ణా నదుల మధ్య ఇసుకలో అక్షరాలు దిద్దిన విద్యావంతుడు, పేద ప్రజల కోసం ఉన్నత ఉద్యోగాన్ని వదిలిన ప్రవీణ్ కుమార్ ను కుల, మతాలకతీతంగా ఎంపీగా గెలిపించాలని కోరారు. ప్రవీణ్ కుమార్ లాంటి వ్యక్తిని పార్లమెంట్‌కు పంపితే పార్లమెంటుకే గౌరవం పెరుగుతుందన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతులకు రైతుబంధు రావడంలేదని అన్నారు. సాగునీరు అందక పంట పొలాలు ఎండిపోయి, కరెంటు కష్టాలు మొదలయ్యాయని విమర్శించారు. మాదిగలంతా ఏకగ్రీవంగా కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.

**ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలి: రాల చంద్రశేఖర్ రెడ్డి (మాజీ ఎంపీ)**

గురుకులాలను దేశంలో ఎక్కడా లేని విధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించి లక్షలాదిమంది ఉన్నతంగా తీర్చిదిద్దిన వ్యక్తి ప్రవీణ్ కుమార్ ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరుపై ఉందనిహాఅన్నారు. ఆయన ఎంపీగా గెలిస్తే ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి హామీ కల్పిస్తారని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ వద్దకు హామీలుగా మిగిలాయి తప్ప, ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు.ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే భారాసకు ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు బీఎస్పీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సభలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ రంగినేని అభిలాష్ రావు, మాదిగ ఐక్య వేదిక నాయకులు నాయకులు మంగి విజయ్,గోవర్ధన్, గాయకుడు గిద్దె రామనరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# మోడీ కేసీఆర్ భారత రాజ్యాంగ వ్యతిరేక శక్తులు

- భారత రాజ్యాంగనికి రక్షణ రాహూల్ గాంధీకే సాధ్యం
- కాంగ్రెస్ అంటేనే లౌకిక వాదం కలిగిన పార్టీ
- కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవినీ ప్రజలు ఆశీర్వదించి గెలిపించండి
- బీజేపీ, బీఅర్‌యస్ పార్టీలను ఓడించాలి
- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)–చారగొండ వెంకటేష్ మే 6:**

కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ నాయకుడు కెసిఆర్ లు ఇద్దరు రాజ్యాంగ వ్యతిరేక శక్తులే అని తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్ సోమవారం విలేకరు ల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని ప్రజలు ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించి తీరాలని ఆయన అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడే పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనని ఈ సందర్భంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే లౌకికవాదం అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడడంలో రాహుల్ గాంధీకే సాధ్యం అవుతుందని కుంద మల్లికార్జున్ పేర్కొన్నారు. గతంలో మాజీ ముఖ్య మంత్రి టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ భారత రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడడం జరిగిందన్నారు. ఇప్పుడు మోడీ మళ్ళీ అధికారంలోకి రాగానే భారత రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి మంత్రులు, ఎంపీలు బహిరం గగానే మాట్లాడుతున్నారన్నారు. రాజ్యాంగానికి రక్షణ ఉండాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈనెల 13న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవిలి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పైన ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ళ రామకృష్ణ, నారుమళ్ళ బాలరాజ్, వెంకటేష్, మోహన్, కేశవులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులదే కీలక పాత్ర

**– జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పోలింగ్ నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారులదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. వనపర్తి అసెంబ్లీ నియోజకవ ర్గానికి కేటాయించిన పీఓలు, సహాయ పీఓ లకు ఎన్నికల నిర్వహణ, ఈ .వి.యంలపై సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమనికి 389 మంది పీఓ, సహాయ పీఓలు హాజరయ్యారు.ఈ శిక్షణ తరగతులను జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలు వలు కాపాడటానికి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహిం చడం చాలా ముఖ్యమని అన్నారు. పోలింగ్ స్టేషన్లో అడుగు పెట్టిన తర్వాత అక్కడి పరిస్థితులను అదుపులో ఉంచుకునే బాధ్యత పీవో, ఏపీవోలపై ఉంటుందన్నారు. ఈ.వి.యంల నిర్వహణలో కానీ, వివిధ రకాల ఫారాలు నింపడంలో కానీ మరేదైనా చిన్న అనుమానం వచ్చినా ఇక్కడే మాస్టర్ ట్రైనర్ ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున మా త్రం ఒక్క తప్పు జరగడానికి వీలు లేదన్నారు. పి.ఒ డైరీని బాగా చద వాలని, పోలింగ్ రోజున ప్రిసైడింగ్ అధికారి అక్కడి పోలింగ్ స్టేషన్ కు సుప్రీం బాస్‌గా ఉంటారని తెలియజేశారు. ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించేందుకు విధుల పట్ల కఠినంగా ఉండాలని సూచించారు.





# ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అమ్ముతున్నడు

(మొదటి పేజీ తరువాయి..)

ఇప్పుడు అంబేద్కర్‌ను కాపాడుకోవాల్సిన పరిస్థితి వచ్చింది అని, ప్రజలకు స్వేచ్ఛ, రిజర్వేషన్లు ఉండాలి అంటే రాజ్యాంగాన్ని కాపాడుకోవాలన్నారు.

రాహుల్ గాంధీ విద్వేషక వాతావరణంలో ప్రేమను పంచుదాం అంటున్నారు. నరేంద్ర మోడీ దేశాన్ని విచిన్నం చేస్తూ విద్వేషాన్ని రెచ్చగొడుతూ మనుషుల్ని కులాలుగా మతాలుగా ప్రాంతాలుగా విడదీసి రాక్షస పాలన సాగిస్తున్నాడు అని , నరేంద్ర మోడీ దేశాన్ని అమ్మకానికి పెడుతున్నాడు, దళితులు, పేదలు, క్రిస్టియన్ లు, ముస్లింలు, మహిళలు అంటే గిట్టదు అని, ఈ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పి మన రాహుల్ గాంధీని ప్రధానిని చేసుకోవాలి అన్నారు. రాహుల్ గాంధీ మాత్రమే భారతదేశాన్ని ప్రగతి బాటలో ముందుకు నడుపుతారు అని, బి.ఆర్ అంబేద్కర్ శక్తి ఏంటో మనం చూపించాలి అని, మీ ఇంటి బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని కోరుతున్నాను అన్నారు. శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ పాలనల రాజ్యాంగం, లౌకికత్వం ప్రమాదంలో ఉన్నాయి అని, మాలలకు సరైన న్యాయం జరగాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి అన్నారు. రాష్ట్ర ప్రజలు రాహుల్ గాంధీ నాయకత్వానికి మద్దతు తెలపాలని అన్నారు.

అంబేద్కర్‌ను అవమాన పరిచే విధంగా బీజేపీ తీరు ఉంది అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే మన జీవితాలకు వెలుగులు వచ్చాయి, ఇప్పడు మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే బావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది అన్నారు. అంబేద్కర్ బాటలో కాంగ్రెస్ పార్టీ నడుస్తుంది అని, కాంగ్రెస్ పార్టీని బలపరిస్తేనే మనకు భవిష్యత్తు ఉంటుంది అన్నారు. మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు చాలా కీలకమైనవి. ఇవి మన భవిష్యత్తును మార్చబోయే ఎన్నికలు, మన భవిష్యత్తు మన చేతిలో ఉంది అన్నారు. మాలాల్లో రాజకీయ చైతన్యం ఎక్కువ, అంబేద్కర్ బాటలో నడిచి మనం అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి అన్నారు. కడియం శ్రీహరిని ఎవరు కొనలేరు, కొనే దమ్ము ఎవరికీ లేదు అని, కడియం శ్రీహరి ఎప్పుడు తప్పు చేయడు, తలవంచడు అని మాట్లాడారు. మన భవిష్యత్ ను మనం కాపాడుకుందాము అని, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్య గెలుపునకు ముస్లింల మద్దతు కోరిన ఝాన్సీరెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

ఉండి ఆదుకుంటానని అన్నారు. అంతేకాకుండా మాపై చూపించిన మీ ఆదరణ సంపూర్ణ మద్దతు మన పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యకు తెలిపి మీ మూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారు వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ గ్రామాల నాయకులు ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీసీసీ సభ్యులు కీర్తి రెడ్డి నిరంజన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, దొంగరి శంకర్ పాల్గొన్నారు.









# మీ ఆదరణ చూస్తుంటే కడియం కావ్య గెలుపు ఖాయమైనట్టే

(మొదటి పేజీ తరువాయి..)

అయిందని పించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలో నే ఆరు గ్యారంటీల పథకాలను ప్రవేశపెట్టి అందులో ఇప్పటికే మహాలక్ష్మి, గృహజ్యోతి, ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయల వరకు పెంపు వంటి అద్భుతమైన పథకాలను ప్రవేశపెట్టి ప్రజల నుండి ఎన్నో ప్రశంసలు, అభినందనలు అందుకుంటున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. ఆరు గ్యారంటీలలో మిగిలి ఉన్న పథకాలను కూడా అమలు చేసేందుకు ఎలక్షన్ కోడ్ రావడం వల్ల జాప్యం అవుతుందే తప్ప మరి ఏమీ లేదన్నారు. ప్రతిపక్షాలు చెప్పే అపోహలు ఎవరు నమ్మవద్దని, ఎలక్షన్ కోడ్ అయిపోగానే మిగిలి ఉన్న పథకాలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, ఎవరు ఎన్ని చెప్పినా ఆరు నూరైనా ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు మాట తప్పని మడమ తిప్పని నైజం సీఎం రేవంత్ రెడ్డి దని వారు కొనియాడారు. రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే మన సంక్షేమం మన అభివృద్ధి మరింత రెట్టింపు అవుతుందని అన్నారు. అంతేకాకుండా మమ్మల్ని ఆదరించి గెలిపించిన పాలకుర్తి ప్రజలు తెలివైన వారని మంచి చెడులను బేరీజు వేసుకోవడంలో ప్రతిభవంతులని కష్టపడి సాధించుకున్న కాంగ్రెస్ పార్టీ గెలుపుల కోటలో పాగా వేసేందుకు కడియం కావ్య ను రెండు లక్షల మెజార్టీతో గెలిపించి పోరాటాల ఖిల్లా వరంగల్ గడ్డపై చరిత్ర సృష్టిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్ ఫొటోగ్రాఫర్ హరికి అరుదైన గౌరవం

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–మే 6:**

హైదరాబాదీ వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్ హరి కే.పాటిబండకు అరుదైన గౌరవం దక్కింది. అంతర్జాతీయ పోటీల్లో అరుదైన 100 ఉత్తమ ఛాయ చిత్రాల్లో హరి తీసిన మచ్చల గుడ్లగూబను వేధిస్తున్న మంగళి పిట్ట (నల్లడ్రోంగో) ఫొటో ఎంపికైంది. %2015 నుంచి 35 ఫొటో.ప్రా సంస్థ ద్వారా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఆన్‌లైన్‌లో నిర్వహించిన పోటీలకు విశ్వవ్యాప్తంగా 1.11 లక్షల మంది ఫొటోగ్రాఫర్ల నుంచి 1.15 లక్షల ఫొటోలు వచ్చాయి. ఈ పోటీలకు హరి 9 ఫొటోలు పంపించగా, అన్ని ఫొటోలు రెండో రౌండ్‌కు ఎంపికయ్యాయి. 35 అవార్డ్స్ ఈ ఫొటోగ్రాఫ్‌ల ర్యాంకులను ఈ నెల 11 అధికారికంగా ప్రకటించనున్నది.

